తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము

మొదటి అంతస్థు, DTCP భవనము, AC గార్డ్స్, హైద్రాబాద్ – 500 004.

**అధికారిక ప్రకటన**

**నెం.209-1/ TGSEC-ULBs /2026-2,** **తేదీ:30.03.2026**

భారత రాజ్యాంగంలోని అధికరణ 243 – జెడ్ ఎ ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా, 2019, తెలంగాణ మున్సిపాలిటీల చట్టంలోని సెక్షన్ 20, సెక్షన్ 35, సెక్షన్ 194(1) మరియు సెక్షన్ 195(5) మరియు 2020, తెలంగాణ మున్సిపాలిటీల (మున్సిపాలిటీల చైర్ పర్సన్, వైస్- చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ల మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల నిర్వహణ) నియమాలలోని నియమాలు 3, 4 మరియు 11లను అనుసరించి, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నోటిఫికేషన్ ద్వారా ఆదేశించునది ఏమనగా, జిల్లా కలెక్టర్ చేత ప్రత్యేకంగా అధీకృతం కాబడిన ప్రభుత్వ గెజిటెడ్ అధికారి, సదరు చట్టం మరియు నియమాలను అనుసరించి, నిర్దేశించిన విధానం ప్రకారం మంచిర్యాల్ జిల్లాలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్- చైర్ పర్సన్ పదవులలోని ఆకస్మిక ఖాళీలకు అనుబంధం-Iలోని షెడ్యూల్ ప్రకారం ఎన్నికలను నిర్వహించగలరు.

**సం॥ ఐ. రాణి కుముదిని**
**రాష్ట్ర ఎన్నికల కమీషనర్**

కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల్ జిల్లా గారికి
క్యాతన్‌పల్లి మునిసిపాలిటీ చైర్‌పర్సన్ మరియు వైస్-చైర్‌పర్సన్ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ చేత ఫారం-I ద్వారా అధికారం పొందిన గెజిటెడ్ అధికారి గారికి (కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల్ జిల్లా గారి ద్వారా)

ప్రతి:
పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ & డైరెక్టర్ గారికి,
మున్సిపల్ కమిషనర్, క్యాతన్‌పల్లి మునిసిపాలిటీ గారికి (కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల్ జిల్లా గారి ద్వారా)

**//ధృవీకరించనైనది//**

**సంయుక్త కార్యదర్శి**

**అనుబంధం-I**

**(నోటిఫికేషన్ నెం.209-1/TGSEC-ULBs/2026-2, తేదీ:30.03.2026కి జతపరచబడినది)**

**తెలంగాణ మున్సిపాలిటీల (మున్సిపాలిటీల చైర్‌పర్సన్, వైస్- చైర్‌పర్సన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ల మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2020లోని భాగం-III, నియమం 11 ప్రకారం, మంచిర్యాల్ జిల్లా, క్యాతనపల్లి మున్సిపాలిటీ అధ్యక్ష/ఉపాధ్యక్ష పదవులలోని ఆకస్మిక ఖాళీలను భర్తీ చేయడానికి నిర్వహించవలసిన ఎన్నికల షెడ్యూల్.**

| | | | |
|---|---|---|---|
| 1. | తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 20 మరియు దాని కింద రూపొందించిన నిబంధనల ప్రకారం, మున్సిపాలిటీ యొక్క చైర్‌పర్సన్ మరియు వైస్-చైర్‌పర్సన్ పదవులకు ఎన్నిక నిర్వహించడానికి, జిల్లా కలెక్టర్ చేత ఫారం-I ద్వారా అధీకృతం చేయబడిన ప్రభుత్వ గెజిటెడ్ అధికారి ఫారం-IIIలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయుటకు నోటీసు ఇవ్వవలసిన తేదీ. | : | **తేది:02.04.2026న లేదా అంతకు ముందు** |
| 2. | మున్సిపాలిటీ యొక్క ప్రత్యక్షంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించవలసిన తేదీ మరియు సమయం. | : | **తేది:04.04.2026న ఉదయం11.00 గంటలకు** |
| 3. | మున్సిపాలిటీ చైర్‌పర్సన్ / వైస్-చైర్‌పర్సన్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహణ యొక్క తేదీ మరియు సమయం | : | **తేది:04.04.2026న మధ్యాహ్నం 12.30 గంటలకు** |

**సం|| ఐ. రాణి కుముదిని**
**రాష్ట్ర ఎన్నికల కమీషనర్**

గమనిక:-1. చైర్‌పర్సన్ ఎన్నిక పూర్తయ్యే వరకు, వైస్-చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించరాదు.

2. ఏదైనా కారణం చేత అట్టి పదవికి ఎన్నిక పైన తెలిపిన నిర్ధారిత **తేదీ:04.04.2026**న జరగకపోతే, ఎన్నికల నిర్వహణ నియమాలు, 2020లోని నియమం 6 ప్రకారం మరుసటి రోజు, అంటే **05.04.2026వ తేదీన** (సంబంధిత మునిసిపాలిటీ లో అట్టి రోజు సెలవు దినమైనా కాకున్నా), నిర్వహించాలి.

**//ధృవీకరించనైనది//**

**సంయుక్త కార్యదర్శి**